క్లుప్తంగా

రైస్‌మిల్లు సీజ్



రైతులతో మాట్లాడుతున్న జేసీ నవీన్

గార: మండలంలోని శ్రీకూర్మంలో శ్రీరాజరాజేశ్వరి రైసుమిల్లును జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ శుక్రవారం సీజ్ చేశారు. క్వింటాకు 2 నుంచి 5 కిలోల అదనపు ధాన్యం డిమాండ్ చేస్తున్నారన్న రైతుల ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా తనిఖీ చేసి సీజ్ చేశారు. బోరవానిపేటలో లక్ష్మీ వెంకటేశ్వర మోడరన్ రైస్‌మిల్లు లోనూ అదనంగా వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదు మేరకు యజమానిని హెచ్చరించి రూ.20 వేలు జరిమానా విధించారు.

పకడ్బందీగా భూముల సర్వే

జి.సిగడాం: భూముల రీసర్వే శరవేగంగా, పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు సిబ్బందికి సూచించారు. శుక్రవారం జి.సిగడాంలోని తన కార్యాలయంలో వీఆర్‌ఓ, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారానికి సర్వే దోహదపడుతుందన్నారు. సమావేశంలో డీటీ నిర్మల, ఆర్ఐ రామచంద్రరావు, వీఆర్‌ఓ పి.జగన్నాథం, పి.సింహాచలం, ఎరకయ్య, నీలకంఠం, భూపతి నర్సింగరావు, దుర్గయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత తప్పనిసరి

గార: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన పనులు నాణ్యతతో చేపట్టాలని రామచంద్రాపురం సర్పంచ్ గొలివి వెంకటరమణమూర్తి అన్నారు. జొన్నలపాడులోని ధర్మాన ప్రసాదరావు కాలనీలో సీసీ రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పంచాయతీకి రూ.20 లక్షల నిధులు మంజూరు చేశారని, వాటితో ప్రాధాన్యత ఆధారంగా పనులు చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో గొలివి కొండలరావు, ఎంఎల్‌వో వాసు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మైత్రి తదితరులు పాల్గొన్నారు.

కళింగపట్నం- బందరువానిపేట రోడ్డు పనులు ప్రారంభం

గార: కళింగపట్నం నుంచి బందరువానిపేట వరకు బీటీ రోడ్డు పాడవ్వడంతో మంత్రి ధర్మాన ప్రసాదరావు సూచనలతో ఆర్అండ్‌బీ అధికారులు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. రూ. 16 లక్షల నిధులతో చేపడుతున్న ఈ పనులు శుక్రవారం నుంచి మొదలయ్యాయి. ఆర్అండ్‌బీ ఏఈ హరనాథ్, సర్పంచ్ బి.లలిత ఎర్రన్న పర్యవేక్షించారు.

గోవింద్‌నగర్‌కాలనీలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గోవిందనగర్ కాలనీలో రాజరాజేశ్వరీ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం అన్నదానం నిర్వహించారు. అంతకుముందు పుష్యమాస పౌర్ణమి పురస్కరించుకొని అమ్మవారికి శ్రీచక్రపూజలు నిర్వహించారు. అర్చకులు ధర్మపురి గౌరీశంకరశాస్త్రి, బంకుపల్లి చరణ్‌శంకరశర్మల ఆధ్వర్యంలో ధర్మకర్త మొదలవలస ఉషారాణి, జగన్మోహనరావు దంపతులు, మహిళలు సామూహిక కుంకుమపూజలు చేశారు. కార్యక్రమంలోగురుబెల్లి మల్లేశ్వరరా వు, లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు.

గుప్తా సేవలకు సత్కారం

శ్రీకాకుళం అర్బన్: అంతర్జాతీయ స్థాయిలో వాకర్స్ ఇంటర్నేషన్‌లో అత్యుత్తమ గవర్నర్‌గా పేరుగాంచిన శ్రీకాకుళం నగరానికి చెందిన పి.జి.గుప్తాకు శుక్రవారం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఆవరణలో పవనపుత్రా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నూతన గవర్నర్ కర్రోతు సత్యం, పవనపుత్ర వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఐ.కె.రావు, మాజీ గవర్నర్ జి.ఇందిరాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయం



ఐక్య నినాదం చేస్తున్న ఫ్యాప్టో ప్రతినిధులు

జి.సిగడాం: జిల్లాలో ఉపాధ్యాయుల సంక్షేమానికి, ఉద్యమాలకు బలమైన ఐక్యవేదిక ఫ్యాప్టో (ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) అని సంఘ అధ్యక్షుడు మజ్జి మదన్ మోహన్ అన్నారు. శుక్ర వారం నాగులవలస ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర, జిల్లా కమిటీలతో సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. సీపీఎస్ రద్దుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు బొడ్డేపల్లి రమణమూర్తి, కాయల రమేష్, కిల్లారి వెంకటరమణ, గరుగుబిల్లి రాజశేఖర్, ఎందువ వెంకటరమణ, గుంటుకు వా సు, జె.ఎస్. రాజు, పేకేటి రామారావు, ఎం.ప్రసాదరావు, చిత్తిరి జగదీశ్వరరావు, మొయ్యి జనార్దనరా వు తదితరులు పాల్గొన్నారు.



సంతోషిమాతకు క్షీరాభిషేకం

పాతశ్రీకాకుళంలో కొలువుదీరిన సంతోషిమాత అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ నేతృత్వంలో అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో క్షీరాభిషేకాలు నిర్వహించి మహానివేదన, మహాహారతి నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

– శ్రీకాకుళం కల్చరల్



వైభవంగా అధ్యయనోత్సవాలు

శ్రీకూర్మనాథాలయంలో వైభవంగా అధ్యయనోత్సవాలు నిర్వహిస్తున్నారు. ముక్కోటి ఏకాదశి నుంచి నమ్మాళ్వార్ పరమపదోత్సవం వరకు పది రోజుల పాటు ఏటా ఈ ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. దీనిలో భాగంగా శుక్రవారం శ్రీదేవి,భూదేవి సమేత గోవిందరాజస్వాముల ఉత్సవమూర్తులను మంటపంపై ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకులు చామర్తి సీతారామనృసింహాచార్యులు, స్థానాచార్యులు శ్రీభాష్యం పద్మనాభాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

– గార

ఉమాజఠలేశ్వరునికి ఆరుద్రపూజలు

జిల్లా కేంద్రంలోని నక్కవీధిలో ఉమాజఠలేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆరుద్ర నక్షత్ర పూజలు నిర్వహించారు. అర్చకులు బి.అశ్వనీకుమార్, మహేష్‌ల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాల అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

– శ్రీకాకుళం కల్చరల్



పింఛన్ల పెంపు.. ఆనందం రెట్టింపు

- జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంతోషం
- పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



జి.సిగడాం: పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం:

చంద్రబాబు పాలనలో ఎక్కడ చూసినా ఆకలి కేకలు తప్ప పేదోడి సంక్షేమం కోసం పాటు పడలేదని, ఇప్పుడు టీడీపీ నాయకులు మొసలికన్నీరు కారుస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జి.సిగడాం మండల పరిషత్ కార్యాలయం వద్ద నూతనంగా మంజూరైన 226 పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న నిర్వహించిన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ దాదాపుగా నెరవేర్చినట్లు చెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఖాతాలకే పథకాల లబ్ధి చేకూరుతోందన్నారు. ఇంకా అర్హత ఉండి పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్, సచివాలయం సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. పార్టీలకు అతీతంగా పారదర్శకంగా పథకాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, వైస్ ఎంపీపీలు మీసాల సాధ్వీమని, తోలేటి వెంకటరావు, నాయకులు బూరాడ వెంకటరమణ, పేడాడ శ్రీరామమూర్తి, బుడారి లక్ష్మణరావు, సాకేటి నాగరాజు, తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, సర్పంచులు ముద్దాడ ఈశ్వరమ్మ, కీర్తి తవుడమ్మ, భూపతి సురేష్‌కుమార్, బొల్లా జనార్దనరావు, టంకాల సత్యనారాయణ, బాలి అప్పలసూరి, డోల వెంకటరమణ, చందక సతీష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

లావేరు: కొత్తకుంకాంలో పలువురు లబ్ధిదారులకు సచివాలయ కన్వీనర్లు దొండపాటి వాసు, దొండపాటి రాజేశ్వరి శుక్రవారం పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.నీలయ్య, నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.



లావేరు: కొత్తకుంకాంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యుత్ వాహనాల్లో ఉచిత వైద్యసేవలు

రణస్థలం: మారుమూల ప్రజలకు ఉచితంగా ప్రాథమిక వైద్యసేవలు అందిస్తున్న నైస్ ఫౌండేషన్ సంస్థ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యుత్ వాహనాలను ప్రవేశపెట్టిందని ప్రోగామ్ కోఆర్డినేటర్ ముషం మేఘనాథ్ తెలిపారు. రణస్థలంలోని ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో డాక్టర్ రెడ్డీస్ సహకారంతో సమకూర్చిన 12 విద్యుత్ వాహనాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న అంబులెన్సు స్థానంలో కొత్తగా విద్యుత్ వాహనాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. తొమ్మిదేళ్లుగా రణస్థలం, లావేరు మండలాల్లోని 105 గ్రామాల ప్రజలకు మెరుగైన ఉచిత సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. దీర్ఘకాలిక రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యుత్ వాహనాలను ప్రారంభిస్తున్న ఫౌండేషన్ సిబ్బంది

నేడు లావేరులో విద్యుత్ సరఫరా నిలిపివేత

లావేరు: లావేరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఈఈ ఎస్.బయ్యన్ననాయుడు, ఏఈ పి.వెంకటరమణమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ లావేరులోని 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శనివారం మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో సరఫరా ఉండదని, వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

పీఎం కిసాన్‌కు ఈకేవైసీ తప్పనిసరి

లావేరు: ఈకేవైసీ చేయించుకోకపోతే రైతులకు పీఎం కిసాన్ డబ్బులు ఖాతాలు జమ కావని వ్యవసాయ శాఖ ఏడీఏ వి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గురుగుబిల్లి, అదపాక గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల్లో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఈ నెల 31లోగా ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. పంటల వివరాలను రైతు భరోసా కేంద్రాల్లోని అగ్రికల్చర్ అసిస్టెంట్లకు తెలియజేసి ఈ–క్రాప్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి డి.మహేష్‌నాయుడు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు టి.లక్ష్మణ, నాయకులు బాడిత దొరబాబు, గొర్లె ప్రభాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



గురుగుబిల్లిలో వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ శ్రీనివాసరావు

దిశా సీఐగా సతీష్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



డి.వి.వి.సతీష్‌కుమార్

శ్రీకాకుళం క్రైమ్ : శ్రీకాకుళం దిశా మహిళా పోలీస్ స్టేషన్ సీఐగా డి.వి.వి.సతీష్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సాధారణ బదిలీల్లో భాగంగా ఇచ్ఛాపురం నుంచి ఇక్కడికి వచ్చారు. గతంలో సోంపేట, విశాఖ స్టీల్‌ప్లాంట్ సీఐగా పనిచేశారు. నేరుగా పట్టణంలోని దిశా కార్యాలయానికి వచ్చి డీఎస్పీ వాసుదేవ్‌ను కలిసి విధులు చేపట్టారు.

ప్రజల సహకారంతోనే సంపూర్ణ పారిశుద్ధ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజల సహకారంతోనే సంపూర్ణ పారిశుద్ధ్యం సాధ్యమవుతుందని ఎచ్చెర్ల జెడ్పీటీసీ సభ్యురాలు, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షురాలు బల్లాడ హేమమాలిని అన్నారు. కుప్పిలి గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం చెత్త సేకరణ బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి, పొడి చెత్తలు వేరు చేసి బుట్టలో వేయాలని, సేకరణకు వచ్చే వాహనాల్లో చెత్త వేయాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరి చేరవన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బల్లాడ ఇందుమతి, ఎంపీటీసీ బల్లాడ జనార్దనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెత్తసేకరణ బుట్టలు పంపిణీ చేస్తున్న బల్లాడ హేమమాలిని

దుర్గామల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



శ్రీకాకుళం రూరల్: వాకలవలస (లంకాం)లోని దుర్గాంబికా పంచాయతన దేవాలయంలో దుర్గామల్లేశ్వర స్వామికి పుష్యమాసం, ఆరుద్ర నక్షత్రం, పౌర్ణమి సందర్భంగా శుక్రవారం అర్చకులు జి.నారాయణస్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 102 మంది ఎంపిక

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన జాబ్‌మేళాలో 102 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎస్‌ఈఈడీఏపీ), జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం మరియు నోడల్ జవహర్ నాలెడ్జ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీయువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడాప్ చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు, ఉపాధికి పెద్దపీట వేస్తుందన్నారు. డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ అందివచ్చిన అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు ఇంటర్వ్యూలు జరుగుతున్న క్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎంవీ సత్యనారాయణ, జిల్లా ఉపాధి అధికారి జి.శ్రీనివాసరావు, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారి శ్రీనివాస్, మెప్మా పీడీ కిరణ్, సీడాప్ డీజీఎం రమణమూర్తి, సెట్‌శ్రీ మేనేజర్ అప్పలనాయుడు, నోడల్ జేకేసీ కోఆర్డినేటర్ డాక్టర్ డి.పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.



కంపెనీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

'గౌండు నర్సింగరావు గెడ్డ'గా పిలుద్దాం

గార: మాజీ ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ నాయకుడు గౌండు నర్సింగరావు పేరుతో బైరిదేశిగెడ్డను పిలిచేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని పలువురు వక్తలు కోరారు. శుక్రవారం గౌండు నర్సింగరావు జయంతి సందర్భంగా శ్రీకూర్మం జంక్షన్‌లో యాళ్ల నారాయణమూర్తి ఏర్పాటు చేసిన నర్సింగరావు విగ్రహాన్ని ఎంపీపీ గౌండు రఘురామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ట్లాడుతూ బైరిదేశి గెడ్డ సాధించడంలో నర్సింగరావు ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన పేరు పెట్టేందుకు మండల పరిషత్ సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాలని కోరారు. కార్యక్రమంలో కుమారుడు, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు గౌండు కృష్ణమూర్తి, జెడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు మార్పు ధర్మారావు, అరవల రామకృష్ణ, సర్పంచ్ గౌండు జయరాం, గౌండు కామేశ్వరరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, పీస శ్రీహరిరావు, పీస గోపి, జల్లు గౌరిపతినాయుడు, మార్పు ఆదినారాయణ, కొయ్యాన నాగభూషణం, బి.ఎర్రన్న, యాళ్ల నారాయణమూర్తి, ఎంపీటీసీలు ముద్దాడ గోవిందరావు, పొదిలాపు రామజోగి, గొలివి వెంకటరమణమూర్తి, శిమ్మ ధర్మరాజు. కెప్టెన్ ఎర్రన్న, మైలపల్లి పేరయ్య తదితరులు పాల్గొన్నారు.



గౌండు నర్సింగరావు విగ్రహాన్ని ఆవిష్కరణ నాయకులు

విద్యారంగానికి ప్రభుత్వం ప్రాధాన్యం

శ్రీకాకుళం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు స్పష్టం చేశారు. గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనతో పాటు నాణ్యమైన విద్య అందుతోందన్నారు. ఇప్పటికే అమ్మఒడి, విద్యాకానుక, విద్యాదీవెన, గోరుముద్ద వంటి పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిట్టి జనార్దనరావు, చంద్రమౌళి, యజ్జల గురుమూర్తి, మట్ట వెంకట గోవిందరాజులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

భరిణికాంలో ఇంటింటా కుళాయిలు

లావేరు: మండలంలోని భరిణికాం గ్రామంలో జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటా మంచినీటి కుళాయిలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ డి.రామారావు తెలిపారు. శుక్రవారం గ్రామంలో పర్యటించి కుళాయిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరిణికాంతో పాటు పరిసర గ్రామాల్లో ఇంటింటా కుళాయిలు వేయడంతో తాగునీటి సమస్య తీరిందన్నారు. ఆయనతో పాటు గోవిందపురం పంచాయతీ సర్పంచ్ పిల్లా రాము, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



కుళాయిలను పరిశీలిస్తున్న ఏఈ రామారావు

జగనన్న పాలనలో కోట్లాది కుటుంబాల్లో వెలుగులు

జి.సిగడాం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కోట్లాది కుటుంబాల్లో సంక్షేమ కాంతులు వెలుగుతున్నాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జగన్నాథవలస సచివాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. 193 గృహాలకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాలు, వలంటీర్ల ద్వారా పారదర్శకంగా పథకాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బాణాన చిన్నమ్మడు, ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, బూరాడ వెంకటరమణ, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, నాయకులు బాణాన సూర్యనారాయణ, మామిడి శ్రీనివాసరావు, చిక్కాల ధర్మారావు, పేడాడ శ్రీరామమూర్తి, సర్పంచులు చందక సతీష్, వడిశ మహేష్, భూపతి సురేష్‌కుమార్, తొత్తడి రామారావు, బాలి రమేష్, బాలి అప్పలసూరి, డోల వెంకటరమణ, డీటీ నిర్మల, ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు, ఏఈఈలు ఎం.రమేష్, కె.తిరుపతిరావు, భాగ్యలక్ష్మి, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, ఏపీఓ చోళ్ల సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి పతివాడ భవాని, పొట్నూరు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

డ్రోన్‌తో పురుగు మందుల పిచికారీ

శ్రీకాకుళం రూరల్: నైరా వ్యవసాయ కళాశాల దత్తత గ్రామమైన బైరిలోని పంటపొలాల్లో శుక్రవారం ట్రయల్ రన్‌గా డ్రోన్ సహాయంతో పురుగు మందులు పిచికారీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ జేడీ శ్రీధర్ మాట్లాడుతూ డ్రోన్ల వాడకంతో కూలీల సమస్యను అధిగమించవచ్చన్నారు. తక్కువ సమయంలోనే ఎక్కువ విస్తీర్ణంలో పురుగులమందులు, కలుపు నివారణ మందులు పిచికారీ చేయవచ్చన్నారు. 40శాతం రాయితీతో వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమలో ఎంపీపీ అంబటి నిర్మలా శ్రీనివాస్, నైరా అసోసియేట్ డీన్ డి.శ్రీనివాస్, వ్యవసాయ సలహామండలి చైర్మన్ శిమ్మ నేతాజీ, వ్యవసాయ శాస్త్రవేత్తలు పి.వి.సత్యనారాయణ, చిన్నంనాయుడు, వ్యవసాయశాఖ ఏపీ రజిని, మండల వ్యవసాయాధికారి ఉషాకుమారి తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్‌తో ట్రయల్ రన్ నిర్వహిస్తున్న దృశ్యం

బ్యాంకు సేవలపై అవగాహన

జి.సిగడాం: రైతులు, మహిళా సంఘాల సభ్యులు పొందూరు స్టేట్ బ్యాంకు సేవలను సద్వినియోగించుకోవాలని సంతవురిటి సర్పంచ్ బుడారి లక్ష్మణరావు కోరారు. శుక్రవారం సంతవురిటిలో పొందూరు ఎస్‌బీఐ మేనేజర్ సాహు ఆధ్వర్యంలో రైతు పండగ నిర్వహించారు. కార్యక్రమంలో బొబ్బిలి రీజనల్ అధికారి మురహరి, ఫీల్డ్ అధికారి నవీన్‌కుమార్, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, మాజీ ఎంపీపీ బాలబొమ్మ వెంకటేష్, విశ్రాంత ఉపాధ్యాయులు చందనాల రామకృష్ణారంగారావు, బత్తుల రాము, గోదావరి పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మణరావు

ఆకట్టుకున్న తిరుప్పావై ప్రవచనాలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బ్యాంకర్స్ కాలనీలో శివబాలాజీ ఆలయంలో శుక్రవారం తిరుప్పావై ప్రవచనాలు జరిగాయి. ఈ సందర్భంగా సత్యకూర్మాచార్యులు 22వ పాసురంపై ప్రసంగించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోపి నంబాళ్ల సీతారామాచార్యులు, కమిటీ సభ్యులు జి.తులసీరావు, సామంత్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.